విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

గురువారం 25 జులై, 2024. 4పేజీలు

కేంద్ర మంత్రితో ఎంపీ వేమిరెడ్డి భేటీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనతో నెల్లూరు జిల్లాపరిధిలో జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన అంశాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జాతీయ రహదారుల పెండింగ్ పనులు, నిర్మించాల్సిన ఫ్లైఓవర్లు, జాతీయ రహదారుల విస్తరణకుసంబంధించి నితిన్‌గడ్కరీతో చర్చించారు. ఇందుకు సంబంధించి రిప్రజెంటేషన్‌ను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆయనకు అందించారు. వీటిపై కూలంకషంగా చర్చించిన కేంద్రమంత్రి ఆయా అంశాలపై తప్పకుండా దృష్టిసారించి పూర్తిచేస్తామని తెలిపారు.

వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో

కంప్యూటరీకరణ వేగవంతం చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో కంప్యూటరీకరణ వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సహకారశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం జరిగింది. పిఏసిఎస్‌ల సామర్థ్యం, పారదర్శకత పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం జిల్లాలో 78 పిఏసిఎస్‌లను నాబార్డు జాతీయ సాఫ్ట్‌వేర్ నెట్‌వర్కుకు అనుసంధానం చేసిందని, అందువల్ల కంప్యూటరీకరణ వేగవంతం చెయ్యాలని సూచించారు.జిల్లాలో 54 పిఏసిఎస్‌లలో 2,03,236 మెంబర్‌షిప్‌లు, 25,914 రికార్డులు అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. మిగిలినవి కూడా సెప్టెంబరులోగా పూర్తి చెయ్యాలన్నారు. జిల్లాలో కొత్తగా మల్టీపర్పస్ డెయిరీ, సహకార, మత్స్య సహకార సంఘాల కంప్యూటరీకరణకు జిల్లా ప్రణాళిక సిద్ధం చేసి ప్రణాళిక అమలుకు లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలన్నారు. సహకార రంగంలో వికేంద్రీకృత ధాన్యం నిల్వ కేంద్రాల నిర్మాణానికి జిల్లాలో కోవూరు మండలం పడుగుపాడు పిఏసిఎస్ పైలట్ ప్రాజెక్టు ఎంపిక కోసం సొసైటీ కమిటీ రిజల్యూషన్ చేసి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. దీనిలో వ్యవసాయ మౌలిక సదుపాయాల్కైన గోడౌన్‌లు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, ప్రాసెసింగ్ యూనిట్లు, చౌకధర దుకాణాలు, కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల క్రింద ఒకచోట ఏర్పాటు చేయడం జరుగుతుందని, పిఏసిఎస్‌ల ఆర్థిక కార్యకలాపాలు, ఉపాధి , అవకాశాలు కల్పించడానికి గ్రామీణ ప్రాంతాలలో ఎల్‌పిజి పంపిణీ, పెట్రోల్ పంపులు అవుట్‌లెట్ల ఏర్పాటు కోసం ఐదు పిఏసిఎస్‌లను గుర్తించడం జరిగిందని వాటి ఏర్పాటుకు అన్ని లైసెన్సులు పొంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మరో 5పిఏ సిఎస్లలో పిఎం జన ఔషధి, కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జేసీసేతు మాధవన్, డిసిఓ గుర్రప్ప, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు,పశుసంవర్ధకశాఖ జెడి కోటేశ్వరరావు, డిపిఓ సుస్మిత, నాబార్డు, సహకార బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

బియ్యం ఎగుమతులపై నిషేధం ఎత్తి వేయాలి:ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డ కేంద్ర వాణిజ్యం, పరిశ్రమలశాఖ మంత్రి పియూష్ గోయల్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బుధవారం ఢిల్లీలోని మంత్రి ఛాంబర్‌కు చేరుకున్నఎంపీ .. కేంద్రమంత్రిని సత్కరించి ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అందించిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని వెంటనే తొలగించాలని వారు అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రి పియూష్ గోయల్ దృష్టికి తెచ్చారు. 2023 నాటికి బియ్యం ఉత్పత్తి135 %మీ%కి చేరుకోగా, వినియోగం 109 ఉందన్నారు. గత కొన్ని సంవత్సరాల్లో 15 మిలియన్ టన్నులకు పైగా బాస్మతి రకంకాని బియ్యం.. ఎగుమతులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవలి సంవత్సరాలలో తెలంగాణలో గమనించిన విధంగా బియ్యం ఉత్పత్తి నిరంతరం పెరుగుతోందని, ఇది 2018-19లో 66.7 లక్షల టన్నుల నుండి 2022-23 నాటికి 164 లక్షల టన్నులకు పెరిగిందన్నారు. బీహార్ ఉత్పత్తిని 63 లక్షల టన్నుల నుంచి 76 లక్షల టన్నులకు పెంచింది. 2023 నాటికి ఆంధ్రప్రదేశ్లో 4.40 మిలియన్ టన్నుల మిగులు నిల్వ ఉంది. ఇవి భారీ బియ్యం ఉత్పత్తి మరియు ఎగుమతులకు అవకాశాలను సూచిస్తాయని, ఆఫ్రికా, ఆసియా మరియు గల్ఫ్ లో భారతీయ బియ్యానికి భారీ డిమాండ్ ఉందన్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో ఉత్పత్తి చేయబడిన బాస్మతీయేతర బియ్యాన్ని గల్ఫ్, %ఖూా., జుఖ% మరియు తూర్పు ఆసియా కౌంటీలలోని %చీ=×%లు ఇష్టపడతారని చెప్పారు. గత 15 సంవత్సరాలుగా భారతీయ ఎగుమతిదారులు బ్రాండ్ ఇమేజ్తో సహా మార్కెట్ కనెక్టివిటీని ఏర్పాటు చేసుకున్నారన్నారు. కాబట్టి బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం:కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలందరికీ అన్నివేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికికృషిచేస్తాననినూతనకమిషనర్ మల్లవరపు సూర్యతేజ తెలియజేసారు. నెల్లూరు నగం పాలక సంస్థ కమిషనర్‌గా బుధవారం ఆయన కార్పొరేషన్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారుల సమక్షంలో పూర్ణ కుంభంతో వేద పండితులు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పారదర్శకంగా పాలన అందించేందుకు కృషి చేస్తానని, ప్రజల నుంచి ప్రతిరోజూ అర్జీలు స్వీకరిస్తానని తెలిపారు. నగర పాలక సంస్థ నిర్దేశించిన గడువులోపు పనులన్నీ పూర్తయ్యేలా పర్యవేక్షిస్తానని నూతన కమిషనర్ తెలిపారు. నగరపాలక సంస్థ అన్ని విభాగాలతో సమీక్షలు నిర్వహించి నగరాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తామని కమిషనర్ తెలిపారు. మంచినీరు, రోడ్లు, పారిశుధ్యం తదితర అంశాలపై ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతానని కమిషనర్ వివరించారు. బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ నునగర పాలకసంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ ఢిల్లీలో చేపట్టిన ధర్నా విజయవంతం

నెల్లూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీచంద్ర శేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న దాడులు గురించి వైఎస్ఆర్సిపి ఢిల్లీలో చేసిన ధర్నా విజయవంతమైంది. దేశంలోఉన్నటువంటి అనేక జాతీయ, ప్రాంతీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై దాడులకు సంబంధించిన వీడియోలను, ఫోటో ఎగ్జిబిషన్ను పరిశీలించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి మద్దతు తెలియజేశారు. భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి పార్టీకి అండగా ఉంటామని వారు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులుసరికాదని తెలిపారు. సందర్భంగా మాజీముఖ్యమంత్రి వై జగన్మోహన్ రెడ్డి వచ్చిన ప్రతినిధులకు దాడులకు సంబంధించిన అన్ని విషయాలను వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీరాష్ట్రప్రధాన నాయకులు అందరూపాల్గొన్నారు.సందర్భంగా నెల్లూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం ఓడిపోయినంత మాత్రాన ఆపార్టీకి సంబంధించిన నాయకులను ఇబ్బంది పెట్టడం సరికాదని తెలియజేశారు.ఎంతో నమ్మకంతో ప్రజలు ఒక పార్టీకి ఓటు వేసినప్పుడు.. ప్రజా కోరికలు నెరవేర్చే దిశగా ఆ పార్టీ పనిచేయాలి కానీ.. ప్రతిపక్ష పార్టీ నేతలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు.

కంటైనర్ టెర్మినల్‌పై అసెంబ్లీలో చర్చించిన సోమిరెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు: కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ గత ప్రభుత్వ విధానాలతో చెన్నైకి తరలిపోయిందని అందువల్ల రాష్ట్రానికి రాబడి తగ్గడంతో పాటు, స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయారని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో చర్చించారు. అదాని కృష్ణపట్నంపోర్టు లో గత ప్రభుత్వం అనేక తప్పిదాలు చేసిందని తెలిపారు. రాష్ట్ర మానిటరింగ్ బోర్డు 25 శాతం వాటాను కూడా అదానికి అమ్మేసిందన్నారు. అలాగే కృష్ణపట్నం పోర్టుకు స్థానిక చుట్టుపక్కల రైతులంతా 6, ఎకరాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే విస్తరణ కోసం మరో 6, ఎకరాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అదాని తాను చెన్నైలో కొనుగోలు చేసిన ఎన్నూరు, కట్టుపల్లి పోర్టులలో డస్ట్ కార్గో ఎగుమతులు దిగుమతులు చేయవద్దని అక్కడివారు చెప్పడంతో కృష్ణపట్నం పోర్ట్ లోని కంటైనర్ టెర్మినల్ వ్యాపారాన్ని అక్కడకు తరలించి కృష్ణపట్నం పోర్టును డస్ట్ కార్గో పోర్టుగా చేశారని అందువల్ల స్థానికులు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణపట్నం పోర్టు 1996 మార్చి 10న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసి, కోర్టు అభివృద్ధిని నాట్కో కంపెనీ తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. దేశంలోనే అభివృద్ధి చెందిన పోర్టు లలో కష్టపట్టం పోర్టు నాలుగోదని గుర్తు చేశారు. అలాగే గుంటూరు, ప్రకాశం, రాయలసీమ జిల్లాల నుండి ఈ పోర్టు ద్వారా పొగకు, మొక్కజొన్న, మిర్చి, బియ్యం, ఆక్వా ఎగుమతులు ఇతర దేశాలకు కంటైనర్ల ద్వారా ఎగుమతి చేసేవారన్నారు. కంటైనర్ టెర్మినల్ వ్యాపారం చెన్నైకి తరలిపోవడంతో పోర్టులో పనిచేసే రెండు వేల మంది పర్మినెంట్ ఉద్యోగులు, 10,000 మంది చుట్టుపక్కల మండలాల పరిధిలోని వారిని తెలిపారు. కంటైనర్ తెరినల్ వ్యాపారం తరలిపోవడంతో వీరంతా నిరుద్యోగులుగా మారారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని తన ప్రాంతంలోని నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. కటిపట్నం పోర్టును ఆధారంగా చేసుకుని అనేక కంపెనీలు ఇక్కడి నుండి వ్యాపారం చేయడం జరిగిందని, ప్రస్తుతం ఆరు లైన్ల రోడ్డు కూడా ఉందని, మరింత పారిశ్రామికరణ జరిగే అవకాశాలు ఉన్నాయని, అదాని మంచి మనసు చేసుకొని తిరిగి కంటైనర్ వ్యాపారం ఎగుమతులు దిగుమ తులు జరిగేలా చేయాలని ఆయన కోరారు. అలాగే సంబంధిత మంత్రి పోర్టు అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలపాలన్నారు.

కలెక్టర్‌ను కలిసిన కమిషనర్

విశాలాంధ్ర–నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ గా సూర్య తేజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఆనంద్ ను కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆగని ఇసుక దోపిడీ

విశాలాంధ్ర–లింగసముద్రం: గతంలో గత ప్రభుత్వ సమయంలో ఇసుక దోపిడీ అత్యంత అవినీతిపరంగా మారి నాయకులకు ప్రధాన ఆదాయ వనరుగా మారటం ప్రజలు గమనిస్తూ ఇసుక కోసం పడిన పాట్లు ఇంకా మరువలేదు ఇతరుల ప్రభుత్వం మారటం ఆ ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టిన కొంతమంది ఆదాయం పెంపొందించేందుకు ఇంకా ఇసుక అక్రమంగా తరలిస్తున్నారన్న వాస్తవాలకు నిదర్శనంగా మండల పరిధిలోని అంగరేకులపాడు గ్రామ సమీపంలో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను కందుకూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ దీప్తి కరంతు తనకొచ్చిన పక్కా సమాచారంతో కాపు కాసి బుధవారం పెదపవని గ్రామ సమీపంలో అడ్డుకొని స్వాధీన పరుస్తున్నారు అనంతరం లింగసముద్రం పోలీసులకు టాక్టర్లను అప్పగించారు అధికారుల ఫిర్యాదు మేరకు లింగసముద్రం ఎస్సై బాజీ బాబు కేసు నమోదు చేశారు

రామచంద్ర కు పలువురు సంతాపం

విశాలాంధ్ర– ఉదయగిరి: నర్రవాడ ఎంపీటీసీ రామచంద్ర హఠాత్తుగా గుండెపోటుతో బుధవారం మరణించడంతో పట్టణం లోని అతని స్నేహితులు పలు పార్టీ నాయకులు సంతాపం ప్రకటించారు పట్టణంలో అతను సుపరిచితుడు అందరితో పార్టీలకు కులమతాలకు అతీతంగా అందరితో కలిసిమెలిసి ఉండేవారు పట్టణానికి చెందిన వారు ఎక్కడ కనిపించినా మనస్ఫూర్తిగా మాట్లాడేవారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు వర్షాభావంతో ఉదయగిరిలో నీటి ఎద్దడి ఏర్పడినప్పుడు యువకులతో కలిసి రిలే నిరాహార దీక్ష లో పాల్గొని పెద్ద చెరువులో బోర్లు వేసేందుకు ఆయన కృషి మరువలేదని యువకులు తెలిపారు ఆయన మరణం ఉదయగిరి వాసులకు తీరంలోని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు అతని ఆత్మకు చేకూరాలని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు

గుర్రం జాషువా 53 మూడవ వర్ధంతి

విశాలాంధ్ర–కందుకూరురూరల్: గుర్రం జాషువా 53వ వర్ధంతిని, కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా తొలిసారి అసెంబ్లీలో ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : అధ్యక్షా అంటూ కోవూరు తొలి మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అసెంబ్లీలో ప్రసంగించారు. కోవూరు ప్రజల తరఫున తనగళాన్ని వినిపించారు.గత ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ధ్వజమెత్తారు.బుధవారంఅసెంబ్లీ సమావేశాల సందర్భంగా వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రతిపాదించిన బిల్లుపై జరిగిన చర్చలో ఆమె.మాట్లాడారు.ప్రజలకు గుదిబండలా తయారైన చట్టాన్ని రద్దు చేస్తూనిర్ణయం తీసుకోవడంపై ప్రభుత్వానికి ప్రత్యేకధన్యవాదాలుతెలిపారు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిన కోవూరు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మొదటిసారిగా అసెంబ్లీలో ల్యాండ్ టైట్లింలింగ్ యాక్టుపై మాట్లాడే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్.భూ యజమానులమెడకుఉరి తాడులాంటిదని దుయ్యబట్టారు. టైటిలింగ్ యాక్ట్ ప్రజల భూములు గుంజు కొనేందుకు తెచ్చిన నల్ల చట్టం అని, ప్రజల భూములను రక్షించేది కాదు భక్షించేదిగా ఉందని ఆమె ధ్వజమెత్తారు. ఈ భయంకరమైన చట్టం తెచ్చి ప్రజల భూములపై పెత్తనం చేసే అవకాశం గత ప్రభుత్వం కల్పించిందన్నారు. దశాబ్దాలుగా ప్రజలకు జీవనాధారమైన భూమి హక్కు భద్రతకు గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పెను ముప్పు తేవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారని చెప్పారు. దానితో పాటు ప్రజల పాసుపుస్తకాలపైజగన్ బొమ్మ లెందుకనిఆమె ప్రశ్నించారు. గతప్రభుత్వంవారిస్వప్రయోజనాలకోసంతీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ప్రజలపై రుద్దాలని చూశారన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వ్యాఖ్యానించారు. యజమానులకు ఒరిజినల్ పట్టా ఇవ్వకుండా కేవలం జిరాక్స్ డాక్యుమెంట్లు ఇవ్వడం విడ్డూరమన్నారు. బాధితులు డివిజనల్, జిల్లా స్థాయి సివిల్ కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా గత ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. భూమి ఉన్న వ్యక్తి రెండేళ్లు తన భూమిని నిరూపించుకోకుంటే అది కబ్జా చేసిన వాళ్ల పేరుమీద బదిలీ అవడం చాలా ప్రమాదకరమన్నారు. దీని ద్వారా భూములపై హక్కులను కోల్పోవడం తప్ప చిన్న, సన్నకారు రైతులకు, భూ యజమానులకు మరే గత్యంతరం ఉండదని చెప్పారు. పేదల కడుపు నింపేలా సీఎం చంద్రబాబు నాయుడుగారు తీసుకువచ్చిన అన్నా క్యాంటీన్లను తెచ్చారన్నారు. అన్నా క్యాంటీన్లలో భోజనం తినే పేదలను గత వైసీపీ ప్రభుత్వం బిచ్చగాళ్లతో పోల్చిందని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి అన్నదాతలను బిచ్చగాళ్లుగా చేయాలని చూసిందన్నారు. అందుకే ప్రజలు ఆ పార్టీకి 11 సీట్లే ఇచ్చి ఇంటికి పంపారన్నారు. అలాంటి ప్రమాదకర ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే రద్దు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు చట్టాన్ని రద్దు చేస్తూ బిల్లు ప్రవేశపెట్టడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఇందుకు కోవూరు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

రైల్వే రక్షణ వ్యవస్థ కవచ్ సామర్థ్యం ఎంత?

-లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: పార్లమెంటులోకేంద్ర బడ్జెట్ సమావేశాలుజరుగుతున్న నేపథ్యంలోనెల్లూరుపార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలోరైల్వే రక్షణ వ్యవస్థ కవచ్ పనితీరుపై ప్రశ్నలు వేశారు. రైళ్లు ఢీకొట్టకుండా నిరోధించే సామర్థ్యం కవచ్ వ్యవస్థకు ఉందా,ఉంటే దాని సమగ్రత స్థాయి తెలియజేయాలని కోరారు. అలాగే కిలోమీటరుకు 50లక్షల వరకు అయ్యే ఈ టెక్నాలజీ ప్రపంచంలోనే అత్యంత చౌకదనేది నిజమేనా?ఖర్చు ఇంకాతగ్గించేఅవకాశాలున్నాయా,అలాగేఈటెక్నాలజీని ఇతర దేశాలకువిక్రయించే వీలుందాఅన్నఅంశాలపై ప్రశ్నలువేశారు.దానికికేంద్ర రైల్వే శాఖమంత్రి అశ్వనీ వైష్ణవ్ లిఖిత పూర్వకంగా సమాధాన మిచ్చారు. కవచ్ అనేది దేశీయంగా అభివృద్ధి చేయబడిన ఆటోమేటిక్ రైల్ రక్షణ వ్యవస్థ అని, అత్యంత సాంకేతికత తోరూపొందించబడిందన్నారు.ఈ వ్యవస్థనిర్దేశితవేగంలోనడుస్తున్న రైలులోలోకో పైలట్‌కి సహాయం అందిస్తుందన్నారు. రైలు రక్షణ వ్యవస్థను సొంతంగా అభివృద్ధి చేసుకున్న ప్రపంచ దేశాల్లో భారత్ ఒకటని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవస్థకు సిస్టమ్ భద్రతా సమగ్రత స్థాయి–4 ధృవీకరించబ డిందన్నారు. కవచ్ - 4.0 వ్యవస్థ రైల్వే ప్రమాదాలను, రైలు ఢీకొనే సంభావ్యతను తగ్గిస్తుందని చెప్పారు. దీని స్పెసిఫికేషన్‌ను ఆమోదించిందన్నారు. విభిన్నమైన రైల్వే నెట్‌వర్క్ లకు అవసరమైన అన్ని ప్రధాన ఫీచర్లను ఇది కవర్ చేస్తుందని చెప్పారు.ఈవ్యవస్థసామర్థ్యాన్ని పెంచడానికి మరియు అమలు చేయడానికి మరిన్ని ట్రయల్స్ వివిధ దశల్లో ఉన్నాయనివివరించారు.అలాగేమనరైల్వేరక్షణవ్యవస్థకవచ్‌ను ఇతర దేశాలుస్వీకరించే అవకాశంకూడాఉందనిఅన్నారు.

విద్యా రంగ సమస్యలపై యుటిఎఫ్ మండల అధికారులకు వినతిపత్రం

విశాలాంధ్ర – అనంతసాగరం : యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు స్థానిక మండల కేంద్రమైన అనంతసాగరంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి తాజ్ మస్రూర్, ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను కలిసిన యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి విద్యారంగ సమస్యల మీద వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ప్రాథమిక విద్యా వ్యవస్థ ను నిర్వీర్యం చేసే 117 జి.ఓ ను రద్దు చేయుట ,ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలలో బోధన,ఒకే సిలబస్–ఒకే పరీక్షా విధానం అమలు పరచాలని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వుద్దిబోయిన వెంకటేశ్వర రెడ్డి, షేక్.సాధిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి హెచ్.మోహన్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యాశాఖ లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం నందు %ఖుఖీ% సీనియర్ నాయకులు కె.వెంకటేశ్వర్లు, కె.మహబూబ్ భాషా,షేక్.రహంతుల్లా, యస్.తిరుపతయ్య,తాజుద్దీన్‌ఆర్.కృష్ణయ్య,యన్.సుబ్బరాయుడు,మస్తాన్ యస్.పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కృష్ణకాంత్‌తో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి భేటీ

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు:నెల్లూరు జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జి. కృష్ణ కాంత్‌తో నెల్లూరు రూరల్ టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ సంబంధించి పలు అంశాలను వారు చర్చించారు. ఇటీవల జరిగిన రొట్టెల పండగ విజయవంతనికి జిల్లా పోలీసు యంత్రాంగం తరఫున మంచి సహాయ సహకారాలు అందించాలని ధన్యవాదాలు తెలిపారు. టిడిపి నేతలు నూకరాజు మదన్మోహన్ రెడ్డి ,దాట్ల చక్రవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటూరి చొరవతో స్మశాన వాటికలో పిచ్చి చెట్ల తొలగింపు

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవతో పట్నంలోని ముత్యాల కుంట వద్ద ఉన్నహిందూ స్మశాన వాటిక, ఉప్పు చెరువులోని స్మశాన వాటిక పోతురాజు మిట్ట కు సంబంధించిన స్మశాన వాటిక లలో బుధవారం పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో జెసిపి తో చిల్ల చెట్లను పిచ్చి చెట్లను తొలగించారు దీంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు కాంట్రాక్టర్ వడ్డెళ్ళ రవిచంద్ర సవిడి బోయిన వెంకటకృష్ణ అత్తింటి శివకృష్ణ మచ్చ మనోహర్ బొమ్మ శివ పేలా శ్రీనివాసులు కొత్తూరు సుధాకర్ తదితరులు ఈ పనులను పర్యవేక్షించారు

117 జీవోను రద్దు చేయాలి

విశాలాంధ్ర–ముత్తుకూరు :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర యూటీఎఫ్ పిలుపు మేరకు ముత్తుకూరు మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్ కు బుధవారం మెమొరాండం అందించడం జరిగింది. జి ఓ. 117 రద్దు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా తెలుగులో బోధన జరపాలని, ప్లస్ 2 పాఠశాల లో రెగ్యులర్ టీచర్లను నియమించాలని కోరుతూ మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్ కు బుధవారం.మండల యూటీఎఫ్ మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో శశి కుమార్, అమర్ నాథ్,ఉమ,శ్రీదేవి, అహమ్మద్, నారాయణ లు పాల్గొన్నారు.

అన్నా కాంటీన్ల పునరుద్ధరణ పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నగర పాలక సంస్థ పరిధిలోని అన్నా కాంటీన్ల పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి రానున్న ఆగస్టు15 వ తేదీ నాటికి అందుబాటులోకి తేవాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ సూర్యతేజఆదేశించారు. కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లోనగర పాలక సంస్థ ఇంజనీరింగ్విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో ఎంపిక చేసిన అన్నా కాంటీన్ల ప్రాంగణాలను పరిశుభ్రం చేసి,కాంటీన్ నిర్వహణకుఅవసరమైన విద్యుత్, వెలుగులు, ఫర్నిచర్, తదితరఅన్నిమౌలికవసతులను కల్పించాలని సూచించారు. అదే విధంగా నగర వ్యాప్తంగా మంచినీటి సరఫరాను అనునిత్యం పర్యవేక్షిస్తూ అంతరాయం లేని పరిశుభ్రమైన తాగునీటిని అందించేందుకు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈసమావేశంలో ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈలు సంజయ్, చంద్రయ్య, డి.ఈ లు, ఏ.ఈ లు పాల్గొన్నారు.

ఆధార్ స్పెషల్ డ్రైవ్ ఎస్టీ విద్యార్థులకు ఆధార్ కార్డును జారీ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆధార్ స్పెషల్ డ్రైవ్ సెంటర్లలో ఎటువంటి డాక్యుమెంట్స్ లేనిఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఆధార్ నమోదును చేపట్టాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా వారు నెల్లూరు జిల్లా కలెక్టర్ని కలిసి వినతిపత్రం సమర్పించారు. విద్యార్థులు ఆధార్ కార్డు లేక ఎదుర్కొంటున్న సమస్యలను వారుకలెక్టర్కి వివరించగా కలెక్టర్ సావధానంగా విని జిల్లాలో పదివేల మంది ఆధార్ లేని వారిని గుర్తించామని వారికి లేట్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్ నుమండల తాసిల్దారుల ద్వారా జారీ చేసి వారికి ఆధార్ జారీ చెసే డ్రైవ్ చేపట్టామని వారు తెలిపారు. జిల్లాలోనితహసీల్దారులందరూ ఈకార్యక్రమాన్నిప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆధార్ కార్డు లేని వారందరికీ ఆధార్ కార్డు వచ్చే విధంగా కృషి చేసేటట్లుగా చర్యలు గైకొంటామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలోరాష్ట్రకోశాధికారి ఆదినారాయణ , నగర అధ్యక్షులు ఖాజా రంతుల్లా నగరకోశాధికారిపెంచలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీల కడుపు కొట్టిన కేంద్ర బడ్జెట్

-ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

విశాలాంధ్ర- నెల్లూరుటౌన్ : పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ గ్రామీణ వ్యవసాయ కూలీల కడుపు కొట్టి ధనవంతులకు కార్పొరేట్లు కులకుపెట్టుబడి దారులకు లాభం చేకూర్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు చేశారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ రాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్పై డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్ సిపిఎంకార్యాలయంలోజరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశానికి ఇంకా అన్నం పెడుతూ పెడుతున్న వ్యవసాయ రంగాన్ని అందులో కీలకంగా ఉన్నటువంటి వ్యవసాయకార్మికులను రైతులను, కడుపు మార్చే విధంగా కేటాయింపులు చేశారని ప్రధానంగా కూలి ఆధారంగా బ్రతుకుతున్న కూలీల కు ఎంతో కొంత ఆసరాగా ఉన్నటువంటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం .ఈ చట్టానికి నిధులు కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా చిన్నచూపు చూస్తూ నామమాత్రంగా నిధులు కేటాయించడం బాధాకరమని అన్నారు భారతదేశంలో పేదవాడి కడుపుకి నింపడానికి, వలసలు ఆపడానికి ఉపాధి హామీ ఉపయోగ పడుతుందని పేదవాడికి అంత అన్నం పెట్టే చట్టానికి కేవలం ఈ సంవత్సరం 86000 కోట్లు కేటాయించడం చాలా బాధాకరం దేశం మొత్తం మీద ఈ చట్టం పటిష్టంగా అమలు జరగాలంటే పేదవాడు కడుపు నిండాలంటే రెండు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయింపు చేయాలి. అలా కాకుండా కేవలం 86 కోట్లు కేటాయించిరు ఆ కేటాయించిన నిధులు గతంలో ఉన్న కూలీలు బకాయిలకు సిబ్బంది వేతనాలకు మెటీరియల్ ఖర్చులు కిందకి సరిపోతుంది .మరి ఈ సంవత్సరం అంతా మరల ఉపాధి పనులు చేయాలంటే నిధులు ఎక్కడ నుంచి తేస్తారో తెలియని పరిస్థితి కాబట్టి పేదల కడుపు ఆకలి తీర్చే ఉపాధాన్ని చట్టానికి నిధులు పెంచాలి 200 రోజులు పని కల్పించి 600 రూపాయలు కనీస వేతనం వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు రూరల్ మహాత్మా గాంధీ నగర్ మున్సిపల్ పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. ఐదవ నగర పట్టణ సిఐ వెంకట నారాయణ ఆదేశాల మేరకు ఎస్సైలు భవాని, శ్రీనివాసులు మహాత్మా గాంధీనగర్ మున్సిపల్ పాఠశాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ స్థానికంగా ఉంటున్న నాయకులు కూడా పోలీసు అధికారులకు అక్కడ పరిస్థితిని వివరించారు.దీంతో ఎస్సైలు భవాని, శ్రీనివాసులు స్థానికులతో స్వయంగా మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో కూర్చొని మద్యంసేవించిన లేదావే ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన అటువంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు.ఐదవ నగర పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గట్టిగా ఏర్పాటు చేశామన్నారు. పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పాఠశాల పరిసర ప్రాంతాలను పర్యవేక్షిస్తారన్నారు. పాఠశాల సమీప ప్రాంతంలోని స్థానికులు కూడా ఎప్పుడు ఏ అవసరం వచ్చిన తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి స్థానిక ఇన్చార్జిగుద్దేటి చెంచయ్య, జిలానీ, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

ఎంహెచ్ఓగా చైతన్య బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు కార్పొరేషన్ ఎంహెచ్ఓగా చైతన్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముత్తుకూరు పిహెచ్సి వైద్యుడిగా ఉన్న చైతన్యను డిప్యుటేషన్పై నెల్లూరు కార్పొరేషన్ ఎంహెచ్ఓగా నియమించారు. గతంలో ఉన్న ఎంహెచ్ఓ వెంకటరమణయ్యను మాతృ శాఖకు సరెండర్ చేశారు. ఈ నేపథ్యంలో చైతన్యను ఎంహెచ్వోగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించి మర్యాదపూర్వకంగా కమిషనర్ సూర్య తేజ కలిశారు.

వెంకన్నపాలెంలో ఆధార్ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలంలో గత రెండు రోజులుగా వివిధ గ్రామాల్లో ఆధార్ నమోదు కార్యక్రమం ప్రారంభించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం మండలంలోని వెంకన్న పాలెం సచివాలయంలో ఆధార్ నమోదు కార్యక్రమం సచివాల సిబ్బంది నిర్వహించారు. ఈ ఆధార్ నమోదు కార్యక్రమంలో గ్రామంలోని ఆధార్ కార్డు లేని వారు నమోదు చేసుకోవడం జరిగిందని సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ రజియా తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఆఫీస్ వేళల వరకు ఈ ప్రక్రియ కొనసాగింది సుమారు 100 మందికి ఆధార్ నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకున్నారని అధికారులు తెలిపారు.

సిద్దలయ్య సెంటర్లో డ్రైనేజ్ కాలువను పట్టించుకోరా?

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని పడమిటి వీధి సిద్దలయ్య సెంటర్లో సిద్దలయ్య దేవస్థానం ముందు ప్రక్కన డ్రైనేజ్ కాలువ పూడి పోవ డంతో చుట్టుప్రక్కల ఉన్న మురికి నీరు దేవస్థానం ముందు రోడ్డుపైకి రావడం దుర్గంధంమైన వాసన భరించడమే కాకుండా అనీటిలోనే నడవాలసి వస్తుందని సంబంధిత పంచాయతీ అధికారులకు ఎన్ని సార్లు తెలియజేసినా స్పందించడం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని, విష జ్వరాలు ఎక్కువగా వున్నాయని ఈ మురికి నీటితో అనారోగ్య పాలౌతున్నామని ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని నివాసస్తులు తెలియజేసారు.

సమన్వయంతో పనిచేసి మంచి పేరు తీసుకురావాలి:కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: అధికారు లందరూ సమన్వయంతో పనిచేసి నెల్లూరు కార్పొరేషన్ కు మంచి పేరు తీసుకురావాలని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ సూర్య తేజ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరణ అనంతరం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని పలు విభాగాలను పరిశీలించారు. రెవెన్యూశాఖ, ఎస్టాబ్లిష్ మెంట్, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, కమాండ్ కంట్రోల్ వివిధ విభాగాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి నగర కార్పొరేషన్ కు మంచి పేరు వచ్చు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు. బుధవారం ఆయన పర్యావరణ పరిరక్షణలో భాగంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. కమిషనర్ గా ఆయన బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం విశేషం

చేపల చెరువులో విషం -చేపలు మృతి

విశాలాంధ్ర-ముత్తుకూరు: చేపల చెరువులో గుర్తు తెలియని వ్యక్తులు విషం కలపడంతో చేపలు మృతి చెందిన సంఘటన మండలంలోని మామిడిపూడి గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. బాధితుడైన కాకి బాబు కథనం మేరకు తనకు ఎకరా భూమి ఉందని అందులో చేపలు పెంచుతున్నానని దాని ద్వారానే మనకు జీవనం అని ఆయన తెలిపారు. అయితే మంగళవారం రాత్రి చేపల చెరువు వద్ద ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు విషం కలపడంతో తన చెరువులోని చేపలన్నీ మృతిచెందాయని దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దీంతో పోలీసులు అనుమానాస్పదంగా ఫిర్యాదు రావడంతో విచారణ చేపట్టినట్టు తెలిసింది.

అన్నప్రసాద భవనానికి ఫ్యాన్లు బహుకరణ

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు పట్టణం కనిగిరి రోడ్డు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం వెనుక నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి అన్నప్రసాద వితరణ భవనానికి కందుకూరు వాస్తవ్యులు దోనవల్లి రామారావు ధర్మపత్ని లలిత కుమారి కుటుంబ సభ్యులు 11 సీలింగ్ ఫ్యాన్లను అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యుల చేతులు మీదుగా బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి అన్న ప్రసాద భవనానికి సహకరించిన దాతలకు వారి కుటుంబ సభ్యులకు హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

బి ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్లో ఎన్సిసి సెలక్షన్స్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు లోని బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ నందు 34-ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో బుధవారం ఎన్ సి సి సెలక్షన్స్ జరిగాయి. ఈ సందర్భంగా సుబేదార్ మేజర్ పుష్పరాజ్,హవల్దర్-శ్రేష్ట, ఈ ఎక్స్ హవల్దర్ లక్ష్మీనరసింహారావు ల పర్యవేక్షణలో అర్హత కలిగిన బాలబాలికలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా.. బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ఎన్సిసి లో చేరడం వలన విద్యార్థులకు క్రమశిక్షణ అంకితభావం దేశసేవ అలవడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,స్కూల్ డీన్ రామారావు,ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, నజీర్, సునీత మరియు తదితర ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

నెప్రూ బాబుకుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నెప్రూ బాబుకు ఘన సన్మానం బుధవారం జరిగింది బదిలీపై వెళ్తున్న తహశీల్దారుకు నెప్రూ బాబు కు కార్యాలయ సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించి వీడ్కోలు తెలిపారు. ఎన్నికల సమయంలో బదిలీపై వచ్చిన ఆయన ఎన్నికలు ముగియడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో ఎన్నికలపై వచ్చిన తహశీల్దారు బదిలీల్లో భాగంగా ఆయన బాపట్ల జిల్లాకు తిరిగి వెళుతుండడంతో కార్యాలయ సిబ్బంది శాలువా పూలమాలలు బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నెప్రూ బాబు మాట్లాడుతూ ఎన్నికల విధులు సజావుగా జరిగేందుకు సిబ్బంది అందించిన కార్యాలయ సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు విధి నిర్వహణలో రెవిన్యూ ఉద్యోగులు ఐక్యంగా ప్రజలకు సేవలందించి మంచి పేరు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జహీర్ సీనియర్ అసిస్టెంట్ సందాని ఏఎస్ఓ సుమ సర్వేయర్ రవికుమార్ సివిల్ సప్లై సీనియర్ అసిస్టెంట్ లలితమ్మ వీఆర్వోలు జాఫర్ అంజాద్ వెంకటరమణ మస్తాన్ దయానా సి ఓ నరసింహులు అలీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కృష్ణపట్నం పోర్టును సర్వనాశనం చేశారు

అసెంబ్లీలో సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టును సర్వనాశనం చేశారు ఎన్నిసార్లు పిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. వైసీపి ప్రభుత్వంహయాంలో కృష్ణపట్నం పోర్టులో ప్రభుత్వానికి వున్న25 శాతం షేర్లు దొడ్డిదారిన ప్రైవేటుపరం చేశారు. దేశంలోనే అగ్రగామిగా వెలుగొందిన కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టెర్మినల్‌ను మూతపడేలా చేసి ప్రత్యక్షంగా సుమారు 12వేలమంది ఉద్యోగుల పొట్టకొట్టారన్నారు. పరోక్షంగా కొన్నివేల కుటుంబాలు రోడ్డునపడేలా చేశారన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టెర్మినల్ ద్వారా నెల్లూరు జిల్లాతోపాటు రాయలసీమ కోస్తాలోని అనేక జిల్లాల్లో పండించే వరి, రొయ్యలు ఇతర అనేక వ్యవసాయ ఉత్పత్తులు, గ్రానైట్, తదితర వాటిని ఎగుమతులు చేయగా ఫర్టిలైజర్స్, ఇతర కొన్ని వస్తువులు దిగుమతి జరిగేవి. ఇప్పుడు అవన్నీ పూర్తిగా ఆగిపోయి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎంతోఆర్థిక నష్టం కలిగింది, రైతులు పోర్టు అభివృద్ధి కోసం కొన్ని వేల ఎకరాలు భూములు ఇచ్చారు. అవన్నీ అనేక మంది చేతుల్లోకి వెళ్లాయి. కంటైనర్ టెర్మినల్ తమిళనాడుకి తరలిపోగా అక్కడి ప్రజలు తిరస్కరించిన బొగ్గు ఐరన్‌ఓర్ లాంటి కలుషిత ఖనిజాలు కృష్ణ పట్నంపోర్టుకు రావడంతో డర్టీ పోర్టుగా కృష్ణపట్నం పోర్టు తయారైందన్నారు.

గిరిజన సర్పంచ్ గోడుపై స్పందించిన పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : డిప్యూటీసీఎం పిలుపుతో అసెంబ్లీకి వెళ్లి ఆయనను కలిసిన ముత్తుకూరు సర్పంచ్బూదూరు లక్ష్మి మూడేళ్లుగా వైసీపి నాయకులతోపాటు పంచాయతీ కార్యదర్శి తనను వేధించి, బెదిరించి బలవంతంగా సంత కాలు చేయించుకుం టున్నారని మహిళా సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేసింది. కోట్లాది రూపాయల నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు వేధింపులకు గురైన తనకు న్యాయం చేయాలని ఉప ముఖ్యమంత్రికి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనిపైన స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గిరిజన మహిళా ప్రజా ప్రతినిధి లక్ష్మికి అండగా ఉంటామని, వైసీపీ నేతలతో పాటు అధికారులపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

శిక్షా సప్తాహ్‌లో భాగంగా క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు కొండాయపాలెంలోనినగర పాలక ప్రాథమికపాఠశాలలో "శిక్షా సప్తాహ్"లో భాగంగా క్రీడా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం లక్ష్యాలను మరింత విస్తృతం చేసే విధంగా ప్రభుత్వం 'శిక్షా సప్తాహ' పేరుతో వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడంజరుగుతున్నది. కేంద్రప్రభుత్వంజాతీయ విద్యా విధానాన్ని2020లో ప్రవేశపెట్టింది. ప్రస్తుతం 4సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవంలో భాగంగా ఈనెల 22 నుంచి 29వరకు వారం రోజులపాటు పలుకార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. 3వరోజు కాబట్టి క్రీడా దినోత్సవం నిర్వహించడం జరిగింది.విద్యార్థులకుపలు రకాలక్రీడలుఖోఖ, క్రికెట్, స్కిప్పింగ్, పరుగుపందెం నిర్వహించడం జరిగింది. విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్స్29 నాఅందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన సేవా సంస్థల ప్రతినిధులు

విశాలాంధ్ర–ఉదయగిరి: వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కించవరపు అచ్చం నాయుదుని రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువా పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు అనంతరం రాష్ట్ర స్వచ్ఛంద సేవ అధ్యక్షులు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా రాష్ట్రంలో జరుగుతున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ఆర్గానిక్ ఫార్మింగ్ పద్ధతుల గురించి వివరించారు ఆర్గానిక్ పద్ధతులు ద్వారా రైతులను, చైతన్యవంతులు చేసి ఏపీఓలను భాగస్వామ్యం చేయాలని కోరగా మంత్రి అంగీకరం చారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వి.రమణయ్య, సెక్రెటరీ ,పీకే ప్రకాష్, రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థల సమాఖ్య సలహాదారు,మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ కార్యవర్గ సభ్యులు, వెంకట శ్రీనివాస్ పాల్గొన్నారు.

మత్స్యకారుల డిమాండ్‌పై ప్రభుత్వం నిర్ణయంపై రాజ్యసభలో బీదా మస్తాన్ రావు



విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : రాజ్యసభలోబీద మస్తాన్ రావు మాట్లాడుతూ మత్స్యకారులు పట్టే చేపలకు కనీస ల్యాండింగ్ ధరల వ్యవస్థ ఉండాలని దేశంలోని మత్స్యకార సంఘం నుండి చాలా కాలంగా డిమాండ్ ఉందని, అయితే, దానిపై ప్రభుత్వం ఏదైనా చొరవ తీసుకున్నదాబీ అలా అయితే, దాని వివరాలు మరియు కాకపోతే,దానికిగల కారణాలు తెలియజేయవలసిందిగా కోరిన ప్రశ్నలకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ రాత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. చేపలు పాడైపోయే వస్తువు చేపల ధర మార్కెట్ కాలానుగుణత, సౌలభ్యం, ప్రాంతీయ వినియోగ విధానాల పై ఆధారపడి వుంటుంది డిమాండ్, మార్కెట్‌కు చేరే చేపల పరిమాణం, జాతులు, ప్రాసెసింగ్ రకంవంటి వివిధ కారకాలచే ప్రభావిత మవుతుంది. మత్స్యకారులు కోసం మెరుగైన ధరల వాస్తవికతను ప్రోత్సహించడానికి,మత్స్య శాఖ,భారత ప్రభుత్వం, నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్,ద్వారా ఫిష్ మార్కెట్ ప్రైస్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ అమలువంటి అనేక కార్యక్రమాలను చేపట్టింది. వివిధమార్కెట్‌లలో వివిధ వాణిజ్యపరంగా విలువైన చేప జాతుల ధరల డేటాను సేకరిస్తుంది మరియు మెరుగైన యాక్సెసిబిలిటీ ద్వారామత్స్యకారులువిక్రేతలకువినియోగదారులు,కొనుగోలుదారులకు ఇద్దరికీసాధికారత కల్పించడంఆధారంగావారానికోసారివిశ్లేషణాత్మక నివేదికను ప్రచారంచేస్తుంది.అదనంగా, మత్స్యకారులు చేపల పెంపకందారులు విస్తృతంగా చేరుకోవడానికి ఇ–మార్కెట్ ప్రదేశానికి ప్రాప్యతను పెంచే లక్ష్యంతో భారత ప్రభుత్వ మత్స్య శాఖ ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్‌అవగాహనఒప్పందం పైసంతకం చేసింది. తక్కువ సంఖ్యలో మధ్యవర్తులతో నేరుగా కొనుగోలుదారులు వారి ఉత్పత్తులకు మెరుగైన ధరను తెలుసుకుంటారు. ఇంకా, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద మత్స్య శాఖ హోల్‌సేల్ ఫిష్ మార్కెట్, ఫిష్ రిటైల్ మార్కెట్, ఫిష్ కియోస్క్, హార్బర్‌లు మరియు ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌లు, ఐస్ ప్లాంట్లు/శీతల గిడ్డంగులతో సహా మార్కెటింగ్ మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కేంద్ర ఆర్థిక సహాయం అందించింది. వివిధ రాష్ట్రాలు, యూటీలలో ఇటువంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం , రిఫ్రిజిరేటెడ్, ఇన్సులేటెడ్వాహనాలు, త్రీ వీలర్స్ ఫోర్ వీలర్స్ 2020–21 నుండి 4865.70కోట్లు ఆమోదించబడ్డాయి.

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయండి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : ఇళ్లస్థలాల కొరకు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ కు బుధవారం వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు ఐ మల్లి కార్జున్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో కళాశాలలో 50% ఫీజురాయితీ, జర్నలిస్టులకు శాశ్వత భవనం (ప్రెస్ క్లబ్) సుఏర్పాటు చేయాలని కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని కనుపర్తిపాడు, ఆమంచర్లలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు గుర్తించడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఆలస్యం జరుగుతూనే ఉంది. కావున అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలుమంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, నెల్లూరు జిల్లాలో పనిచేయుచున్న జర్నలిస్టులకు ప్రైవేట్ పాఠశాలల్లో కళాశాలలో చెల్లించు ఫీజులో 50% రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా జర్నలిస్టులకు శాశ్వత భవనం (ప్రెస్ క్లబ్) జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యలపై వచ్చే బాధ్యతలకు తమ సమస్యలను జర్నలిస్ట్ ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకు నేందుకు అవకాశం కల్పించి జర్నలిస్ట్ భవనాన్ని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ ని కోరడం జరిగినది. జర్నలిస్ట్ సమస్యలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగినది. పై కార్యక్రమంలో , భరత్,హుస్సేన్, సురేంద్ర, శ్రావణ్, పోలయ్య, నాయబ్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డిని కలిసిన మనుబోలు టిడిపి నేతలు

విశాలాంధ్ర–మనుబోలు: సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డిని మంగళగిరి మంగళగిరిలో మనుబోలు టిడిపి నేతలు కలిశారు. ఈ సందర్భంగా మండలంలో పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సాని వెంకట రమణయ్య చల్ల గిరి ప్రసాద్ పుడతా విజయ్ సుమన్ తేజ ఉన్నారు.

ఉన్నత పాఠశాలలో స్వదేశీ ఆటలు

విశాలాంధ్ర–ముత్తుకూరు: ముత్తుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం శిక్షా సప్తః కార్యక్రమం జరిగింది. ఇందులో ప్రభుత్వం వారు సూచించిన 75 స్వదేశీ ఆటలలో భాగంగా విద్యార్థులచే కుందుడు గుమ్మ, గోలీల ఆట,బొంగరాల ఆట, అచ్చిన కాయలు, మ్యూజికల్ చైర్, కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల పిల్లల్లో శారీరక సౌష్టవం తో పాటు, బుద్ధి వికాసం, చురుకుదనం ఏర్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫిజికల్ డైరెక్టర్ టి . వి. శేషయ్య, ఫిజికల్ అసిస్టెంట్ రవి బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తులకు

ఉచితంగా మందులు

డిఎం ఏటీవో డాక్టర్ ఖదర్ వలీ

విశాలాంధ్ర, నెల్లూరు కార్పొరేషన్: కుష్టు వ్యాధి గ్రస్తులకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని డి.ఎం.ఏ.టి.ఓ డాక్టర్ ఎస్ కె. ఖదర్ వల్లీ తెలిపారు. బుధవారం ఆయన నెల్లూరు నగరంలోని పడారుపల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను విజిట్ చేశారు. అనంతరం వికలాంగుల కాలనీలో ఇంటింటా కుష్టువ్యాధి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి గ్రస్తులు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే అంగవైకల్యాన్ని జయిం చవచ్చు అన్నారు. కార్యక్రమంలో అధికారి విజయ్,. సీఈవో వెంకటయ్య, ఎఎన్ఎం సౌజన్య, ఆశా కార్యకర్త సుమ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాలో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు రూరల్, కావలి, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి,
సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట,
చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు.
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 8074872332